జయశంకర్ సేవలు మరువలేనివి

జిల్లా వ్యాప్తంగా ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని పేర్కొన్నారు.



సిద్దిపేటకమాన్: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది

సీపీ కార్యాలయంలో...

సిద్దిపేటకమాన్: ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పోలీసు అధికారులు, సిబ్బంది ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ ఎస్ఐలు సాయిలు, సంజీవ్, హెడ్ కానిస్టేబుల్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

బెజ్జంకి(సిద్దిపేట): ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, తిరుపతి, దేవయ్య, శ్రీనివాస్, రాజు, బాలనర్సు, శేఖర్‌బాబు, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.



చేర్యాల(సిద్దిపేట): నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ములుగు(గజ్వేల్): బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..



గజ్వేల్: నివాళులర్పిస్తున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు



హుస్నాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ రజిని, నాయకులు



బెజ్జంకి: బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..



మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్టలో..

క్లుప్తంగా

విషప్రచారం మానుకోవాలి



మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి

బెజ్జంకి(సిద్దిపేట): మానకొండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కున్న ఆదరణను చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని వెంటనే మానుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు లింగాల లక్ష్మణ్ హితవు పలికారు. బెజ్జంకి పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇచ్చిన గురుకులాలు, ఎల్‌ఓసీల పైన దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజు, దేవయ్య, బాబు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి బాసట



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

చిన్నకోడూరు(సిద్దిపేట): తోటి స్నేహితుడు అకాల మరణం చెందడంతో చిన్ననాటి మిత్రులు అంతా ఏకమై రూ. 72 వేలు ఆర్థికసాయం అందించారు. చిన్నకోడూరు గ్రామానికి చెందిన ఎండీ బాబుమీయా ఉపాధి కోసం దుబాయ్ వెళ్లాడు. రెండేళ్ల క్రితం అనారోగ్యంతో అక్కడే మృతి చెందాడు. దీంతో స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని 2000 – 01 సంవత్సరంలో చిన్నకోడూరులో పదో తరగతి బ్యాచ్ మిత్రులంతా కలిసి బాబు మీయా కుటుంబానికి ఆదివారం రూ. 72 వేల నగదును అందిచారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో టిఫిన్ బాక్సుల పంపిణీ



సిద్దిపేటకమాన్: సిద్దిపేటలో నిర్వహించిన హాఫ్ మారథాన్ రన్ సందర్భంగా రంగనాయక్ సాగర్‌పై పోటీల్లో పాల్గొన్న వారి కోసం అల్పాహారం ఏర్పాటు చేశారు. మారథాన్‌లో పాల్గొన్న వారు తినగా మిగిలిన అల్పాహారాన్ని వృథా చేయకుండా సీపీ శ్వేత, డాక్టర్ శాంతి సూచనల మేరకు ప్రభుత్వ ఆస్పత్రిలోని పేషెంట్ల సహాయకులకు అందజేశారు.

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం



ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): అసెంబ్లీ సాక్షిగా మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అబద్దాలు చెప్పారని పేర్కొంటు బెజ్జంకిలోని ఎద్దు బొమ్మ వద్ద కాంగ్రెస్ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. నియోజకవర్గ ప్రజలను తప్పుదారి పట్టించేలా మృతుడి కుటుంబానికి ఎల్‌ఓసీ ఇచ్చినట్లు అసెంబ్లీలో పేర్కొనడం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, యూత్ నియోజకవర్గ ప్రధాన ఉపాధ్యక్షుడు శ్రావణ్ కుమార్, మల్లేశం, కొమురయ్య, రాజు, డీవీరావు, రాజేందర్, శీలం నర్సయ్య పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మృత్యువాత



మృతి చెందిన గొర్రె పిల్లలు

కొమురవెల్లి(సిద్దిపేట): కుక్కల దాడిలో గొర్రెపిల్లల మృతి చెందిన ఘటన మండలంలోని పోసాన్‌పల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఈరి కుమార్ ఉదయం 10 గంటలకు గొర్రెలను మేత మేపడానికి బయటకు తీసువెళ్లాడు. గొర్రె పిల్లలను దొడ్డిలోని పాదిలో ఉంచాడు. ఆ సమయంలో కుక్కలు పాదిలోకి వెళ్లి గొర్రెపిల్లలపై దాడి చేయగా, 7 గొర్రె పిల్లలు మృతి చెందాయి. దీంతో కుమార్‌కు సుమారు రూ.50 వేల నష్టం జరిగిందని తెలిపారు.

'గద్దర్ మృతి తీరని లోటు'



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమంలో పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచిన గాయకుడు గద్దర్ మృతి చెందడం తెలంగాణకు తీరని లోటని టీపీసీసీ సభ్యులు దరిపలి చంద్రం అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు అత్తు ఇమామ్, రాజ్‌వీర్, గయాజుద్దీన్, బైరీ సాయి, అనిల్, నవాజ్ , నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

అదేవిధంగా టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయేంద్ర రెడ్డి, మల్లికార్జున్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు రాములు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల్లో సర్పంచ్ భర్త



పారిశుద్ధ్య పనులు చేస్తున్న సర్పంచ్ భర్త కందూరి ఐలయ్య

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని లకుడారం గ్రామంలో సర్పంచ్ కందూరి కనకవ్వ భర్త బీసీ జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య ఆదివారం పారిశుద్ధ్య కార్మికుడిగా అవతారమెత్తారు. సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండటంతో గ్రామంలో పారిశుద్ధ్యం పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో 5వ, 6వ వార్డుల్లోని మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్తా చేదారాన్ని శుభ్రం చేశారు.

గిరిజన బాలికల హాస్టల్‌కు ప్రహరీ నిర్మించాలి



మాట్లాడుతున్న అదిత్య

హుస్నాబాద్‌రూరల్: పట్టణంలోని మినీ స్టేడియం దగ్గర నిర్మించిన గిరిజన బాలికల వసతి గృహానికి పహరీ లేకపోవడంతో బాలికలకు భద్రత లేకుండా పోతుందని ఏబీవీపీ నాయకుడు సావుల అదిత్య ఆదివారం ఆరోపించారు. పట్టణ శివారులో బాలికల వసతి గృహం నిర్మించినప్పటికీ దానికి చుట్టు పహరీ, కనీసం గేటు ఏర్పాటు చేయలేదన్నారు. అధికారులు స్పందించి, బాలికల భద్రతను దృష్టిలో పెట్టుకోని పనులు పూర్తి చేయాలని లేని పక్షంలో వసతి గృహాన్ని మరో చోటకు మార్చిడి చేయాలని డిమాండ్ చేశాడు.

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

సిద్దిపేటకమాన్: ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం బిల్లును శాసనసభలో ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మౌలానా తెలిపారు.

పార్థివ దేహాలు ఇచ్చేందుకు న్యాయవాది అంగీకారం



అంగీకార పత్రాలను అందజేస్తున్న ప్రతినిధులు

హుస్నాబాద్‌రూరల్: పట్టణానికి చెందిన న్యాయవాది సావుల రాజమౌలి కుటుంబం మరణాంతరం పార్థివ దేహాలను సిద్దిపేట మెడికల్ కాలేజీకి ఇచ్చేందుకు ఆంగీకరించినట్లు శరీర దాతల సంఘం జిల్లా అధ్యక్షుడు బూట్ల రాజమల్లయ్య ఆదివారం తెలిపారు. శనివారము రాత్రి 49వ జన్మదిన వేడుకల సందర్భంగా రాజమౌలి, అతని భార్య సరితలక్ష్మీ, కూతురు హర్షశ్రీలు పార్థివ దేశాలను ఇవ్వడానికి ఆంగీకర పత్రాలను అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ శరీర దాతల సంఘం ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కోయ్యడ కొమురయ్య, కానుగుల మోహన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని చిన్నకిష్టాపూర్ గ్రామంలో సర్పంచ్ కనకయ్య, కొండపోశమ్మతల్లి దేవాలయ డైరెక్టర్ లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో బుడగ జంగాల నాయకులు, వార్డు సభ్యులతో పాటు మరి కొందరు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, బ్రహ్మచారి, యాదగిరి, లింగాల బాలరాజు, బాల్‌నర్సు, సత్తయ్య, బైరి మల్లేశం పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెండ్ షిప్‌డే



బెజ్జంకి(సిద్దిపేట): ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలను ఆదివారం బెజ్జంకిలో యువకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్ర హం వద్ద ఒకరికి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టుకొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.

'సోలిపేట' ఆశయ సాధనకు కృషి చేద్దాం

మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత

దుబ్బాక: తుది శ్వాస విడిచేంతవరకు పేద ప్రజల మధ్యనే గడిపిన మహనీయుడు రామలింగన్న అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత భూంరెడ్డి అన్నారు. ఆదివారం దివంగతనేత రామలింగారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా రామలింగన్న ఆత్మీయ బృంధం నాయకులు కృష్ణ, స్వామి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దుబ్బాక వంద పడకల ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్ రాకేశ్‌రెడ్డి, కౌన్సిలర్ బాలకృష్ణగౌడ్, కనకయ్య, కోఆప్షన్ మెంబర్ ఆసీఫ్, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు ఎల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, లచ్చయ్య, పండు, రమేశ్, రమణ, తదితరులున్నారు.



రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ వనిత, బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట – భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి వర్ధంతి సందర్భంగా సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయనకు నివాళులర్పించారు.

రైతులకు మాయమాటలు చెబుతున్న ప్రభుత్వం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి హరికృష్ణ



మాట్లాడుతున్న హరికృష్ణ

సిద్దిపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మాయ మాటలు చెబుతూ క్షీరాభిషేకాలు చేయించుకుంటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం నారాయణరావుపేట మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ నాయకులు క్షీరాభిషేకం చేయించుకోవడం గోరమన్నారు. రైతులకు రూ. లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి, నాలుగేళ్లుగా రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఎన్నికలు రానున్న సందర్భంగా సీఎం కేసీఆర్ రుణమాఫీ చేస్తానని మాయమాటలు చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, రైతులకు రూ. 2లక్షల రుణ మాఫీ ఏకకాలంలో చేస్తుందన్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ నారాయణరావుపేట మండలాధ్యక్షుడు రాజేశం గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బింగి యాదిగిరి, కిసాన్ కాంగ్రెస్ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజాకుమార్, కాంగ్రెస్ నాయకులు లచ్చన్న, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఎట్రాక్టివ్ చైర్మన్‌గా చంటి



నియామకపత్రం అందుకుంటున్న చంటి

గజ్వేల్‌రూరల్: రోటరీ క్లబ్ 3150 డిస్ట్రిక్ట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎట్రాక్టివ్ చైర్మన్‌గా చంటి నియామకమయ్యారు. పట్టణానికి చెందిన చంటి రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడిగా, అసిస్టెంట్ గవర్నర్‌గా, గ్రామ వికాస చైర్మన్‌గా నిర్వహించిన బాధ్యతలను గుర్తించిన రోటరీ క్లబ్ గవర్నర్ రాజశేఖర్‌రెడ్డి గుంటూరులోని ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరులతో చంటి మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రోటరీ క్లబ్ ఎట్రాక్టివ్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు కరుణాకర్‌రెడ్డి, బాపురెడ్డి, నర్సింహారెడ్డి, బాబుగౌడ్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల దినోత్సవం వేళ..



ఉపాధ్యాయులతో వర్గల్ 2004-05 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వర్గల్(గజ్వేల్): స్నేహితుల దినోత్సవం వేళ మండలంలోని గౌరారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి వేదికైంది. ఆదివారం ఒక ఫంక్షన్‌హాల్‌లో వర్గల్ జెడ్పీహైస్కూల్ 2004 – 05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, మరో ఫంక్షన్‌హాల్‌లో గౌరారం జెడ్పీహైస్కూల్ 2005 – 06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. సరిగ్గా ఫ్రెండ్‌షిప్ డే రోజున జరిగిన ఈ వేడుకలో స్నేహితులందరూ ఒక్కరికీ ఒక్కరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఇదే వేదికపై ఘనంగా సన్మానించారు. రెండు పాఠశాలల పూర్వవిద్యార్థులు వేర్వేరు చోట్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న సర్పంచ్

గజ్వేల్‌రూరల్: గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహించిన రామచంద్రం సేవలు ఎనలేనివని గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామసర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీగిరిపల్లి గ్రామపంచాయతీ కార్మికునిగా విధులు నిర్వహించిన పొట్ట రామచంద్రం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ రూ. 20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికునిగా గ్రామాభివృద్ధిలో రామచంద్రం చేసిన సేవలు మరచిపోలేనివని, బాధిత కుటుంబానికి గ్రామపంచాయతీ పాలకవర్గం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆర్థికసాయం అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, ఉపసర్పంచ్ కుమార్‌గౌడ్, గ్రామస్తులు యాదగిరి, బాబు, కన్నాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

❖ పట్టణ వడ్డెర కమిటీ ఎన్నిక

చేర్యాల(సిద్దిపేట): వడ్డెర సంఘం పట్టణ కమిటీ ఎన్నిక పట్టణ కేంద్రంలో శనివారం రాత్రి నిర్వహించారు. ఈ ఎన్నికలో నూతన అధ్యక్షుడిగా శివరాత్రి మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా అలకుంట యాదగిరి, ప్రధాన కార్యదర్శులుగా బోదాసు భాస్కర్, బోదాసు బాబు, కోశాధికారులుగా పల్లపు బాబు, బోదాసు శివాజి, సలహాదారులుగా బోదాసు కొమురయ్య, కొమ్ము రాజుల వెంటకయ్య, బోదాసు శివయ్య, బోదాసు చిన్న మల్లయ్య, శివరాత్రి రాజు, బోదాసు రవి, పల్లపు వెంకటేశ్, పల్లపు కనకరాజులు ఎకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

❖ నేటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలో సోమవారం నుంచి ఈనెల 23 వరకు గ్రామాల వారీగా పశువులకు గాలికుంటు వ్యాధి, లంపిస్కిన్ టీకాలను వేస్తారని బెజ్జంకి పశు వైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

❖ ఆపద సమయంలో 108 సేవలు

చేర్యాల(సిద్దిపేట): ఆపద సమయంలో 108 సేవలు వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం, జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి అన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపుతప్పి కిందపడి గాయపడిన భార్య, భర్తలకు 108 సిబ్బంది చికిత్స అందించిన ఘటన పట్టణ కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన బొడ్డు రాజు, బోడ్డు స్వప్న హాస్టల్లో ఉంటున్న తమ కూతురును చూసేందుకు వెళ్తూ పట్టణ శివారులోని చేర్యాల – నర్సాయపల్లి రోడ్డుపై బైక్ అదుపుతప్పి కింద పడిపోయారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న 108 సిబ్బంది సుల్తాన్ రాజ్, యాదయ్య అక్కడికి వెళ్లి వారికి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

❖ బీసీల హక్కుల పరిరక్షణే లక్ష్యం

గజ్వేల్: హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకుసాగుతామని గజ్వేల్ బీసీ ఐక్య వేదిక నాయకులు ప్రకటించారు. ఆదివారం గజ్వేల్‌లోని టీవైఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సభలో ఐక్య వేదిక నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కామల్ల అయిలయ్య, సత్తయ్య, దుర్గాప్రసాద్, రామచంద్రం, రాజేశం, నర్సింగరావు, రేగొండ తదితరులు మాట్లాడారు. గజ్వేల్‌లో త్వరలో ప్రొఫెసర్ జయశంకర్, జ్యోతిరావుపూలే విగ్రహాలతోపాటు 1969 తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అయిల నర్సింలు విగ్రహాల ఏర్పాటుకు తీర్మానం చేశారు.

❖ మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటా

తొగుట(దుబ్బాక): మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన మద్ది స్వామి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పంది నర్సింలు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని భార్య లక్ష్మీకి రూ. 16వేల ఆర్థికసాయం అందజేశారు. మిత్రుడి పిల్లలు ఇద్దరు కుమార్తెలు, కుమారుడి చదువులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. నాయకులు రాజు, రవి పాల్గొన్నారు.

❖ ప్రయాణికుడికి బ్యాగు అప్పగింత



హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ కిరణ్‌కుమారి బస్సులో ప్రయాణికుడు మరిచిపోయిన బ్యాగును అతనికి అప్పగించింది. శనివారం కరీంనగర్‌కు వెళ్లే బస్సులో పీడీ రాజమల్లయ్య ప్రయాణించారు. కరీంనగర్‌లో బస్సు దిగిపోయే క్రమంలో ఒక బ్యాగును అందులో మర్చిపోయాడు. అతను పాఠశాలకు వెళ్లేక్రమంలో అతను తెచ్చిన రెండు బ్యాగుల్లో మరోటి లేదని తెలుసుకొని వెంటనే హుస్నాబాద్ డిపో కంట్రోల్‌కు ఫోన్ చేసి తాను ప్రయాణించిన బస్సు నంబర్‌ను టికెట్‌పై చూసి చెప్పాడు. కంట్రోల్ బస్సులో విధులు నిర్వర్తించిన కండక్టర్ ఫోన్ నంబర్‌ను రాజమల్లయ్యకు ఇవ్వడంతో అతను ఫోను చేసి బస్సులో బ్యాగు మరిచిన విషయం చెప్పాడు. బస్సులోనే బ్యాగు ఉండటంతో రాత్రి హుస్నాబాద్‌కు వచ్చిన రాజమల్లయ్యకు బ్యాగును అప్పగించాడు.

❖ సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

తొగుట(దుబ్బాక): మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన దాసరి దశరథంకు రూ. 24వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం బీజేపీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు ఆంజనేయులు, కురుణాకర్, శ్రీకాంత్, అజయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.